ప్రమాదాల హెచ్చరికలు చేసే కొత్త పరికరం

లండన్, జూలై 20

దూర ప్రాంతాలలో ఉన్నకర్మాగారాలలో లేదా మనుషులెవరూ ఉండని యంత్రాలవద్ద ప్రమాద పరిస్థితులు ఏర్పడితే వెంటనే హెచ్చరికచేసేటట్టు నూతన పరికరాన్ని బ్రిటన్‌లో ఒక సంస్థ తయారు చేసింది. "డైఆలారం" అనిది పేరు. ప్రమాదము జరిగే పరిస్థితి ఏర్పడగానే శబ్దాలు చేసి ఒక టెలిఫోనుకు లేదా కొన్ని టెలిఫోన్‌లకు తెలియ చేస్తుంది ఈ పరికరము. మరొక టెలిఫోనుకు విలువడానికి వీలుగా ఈ పరికరానికి కూడా ఒక టెలిఫోన్ వర్ గూడా ఉంటుంది.

జనగామ గుమాస్తా సంఘం ఎన్నికలు

(మా విలేకరి)

జనగామ, జూలై 20

ఇటీవల జనగామ శివాలయములో గుమాస్తా సంఘం వార్షిక సమావేశం జరిగింది. సమావేశంలో దీనికన్న పూర్వ కార్యవర్గమును ఎన్నుకొన్నారు:

అధ్యక్షులు: శ్రీ సముద్రాల వేంకటరామయ్య, ఉపాధ్యక్షులు: శ్రీ చామియదగిరి, కార్యదర్శి: శ్రీ గోవిశెట్టి వరదారి, సంయుక్త కార్యదర్శి: శ్రీ కొమ్మరాము లు, సహకార కార్యదర్శి: శ్రీ కటం రామస్వామి, కోశాధికారి: శ్రీ గోవిశెట్టి వరగిరి, మరో తొమ్మిది మంది సభ్యులుగా ఎన్నుకొన్నారు.

కోదాడ్ గ్రామంలో తాగునీటి నియంత్రణ

నల్గొండ, జూలై 20

కోదాడ్ పంచాయతీ సమితి బ్లాకులో 1966-67 కాల వ్యవధిలో 40 వైద్య అవసరాలు అరికట్టవలసి వచ్చింది.

కోదాడ్ పరిధిలో జూలై 25వ వారములో గ్రామములో కలుషితమయిన త్రాగునీటి వల్ల కలిగిన ఒక వంద అనారోగ్యములు అరికట్టవలసి వచ్చింది

ఈ ప్రదేశపు ఆయ్రదం కావడానికి కోదాడ్ పంచాయతీ సమితి బ్లాక్ అధ్యక్షుడు శ్రీ కె. తిరుపతిరెడ్డి వైస్ చైర్మన్ గా ఒక సమితి ఏర్పడింది తదితర అధికారులు పై వ్యాపారపు సంస్థ ధించి ప్రచారాలయి సహకరిస్తారు

ఆకాశవాణి కార్యక్రమాల సలహా సంఘ సమావేశము

హైదరాబాదు జులై 21

ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం కొత్తగా ప్రవేశపెట్టిన కార్యక్రమాలలో "భారత దర్శిణి" ఒకటి. దీని ఒకసారి ఆలోచన ప్రతి బుధవారము రాత్రి 7-30 గంటలకు ఐదు నిమిషాల పేపు ఈ ప్రసారము కొనసాగుతుంది. జూన్ 1వ తేదీనుంచి ఈ ప్రసారాలు ప్రారంభమయినాయి. మత, సంస్కృతి, విజ్ఞానము, పరిశ్రమలు, రాజకీయాలు మొదలయిన వాటిలో భారతదేశపు ఉన్నత సాంప్రదాయాలను ఈ ప్రసంగాలలో వివరించటము జరుగుతుంది. ధరవరల స్థిరీకరణకు రూపాయి విలువ తగ్గింపు ప్రస్తుత పరిస్థితులలో సామాన్య పౌరుని బాధలు మొదలయిన విషయాలపై ప్రతి రోజు, విజయవాడ కేంద్రం సహకార సమస్యలలో ప్రసంగాలు ప్రసారం చేయబడతాయి.

సామాన్య మానవుడు కలిగి తుంటము అనగా పాడు చేసుకొని భయపడే పోలంలో వృత్తి చేసుకోటం కిరాయ పదేదుకై ఈ ప్రసంగాలు ఉద్దేశించబడినాయి. శ్రోతలను అధికంగా ఆకర్షించిన "భక్తి గీతాలు" కార్యక్రమాల ప్రసారాలాన్ని మే 15 తేదీ నుంచి 30 కి పెంచారు. ఇందుకుగాను ఉదయము ప్రసారాలను రెండుగంటలకే ప్రారంభిస్తారు. విజయవాడ కేంద్రము సహకార సమస్యలతో ఇది కొనసాగుతున్నది. హైదరాబాద్, విజయవాడ కేంద్రాలనుంచి ప్రసారమయ్యే భక్తి గీతాలు, సూక్తి ముక్తావళి దీనిలో ప్రధానాంశాలు. హైదరాబాదు ఆకాశవాణిలోని హిందుస్థానీ సంగీత విభాగపుకళాకారులు ఇంతకు ముందు పాడలేని ఇన్నుడుకూడా హైదరాబాద్ 'ఎ' మంచి హిందుస్థానీ సంగీత కార్యక్రమాలను ప్రసారము చేస్తారు. ఒక్క బుధవారము తప్ప మిగతారోజులలో ఈ కార్యక్రమాలను ప్రసారము చేస్తారు. పార్టుసేన్ మీద 30 నిమిషాల పేపు ఒక కార్యక్రమము కూడా ప్రసారంచేయబడుతుంది దీన్ని విజయవాడ కేంద్రం రికార్డు చేస్తుంది. భారతదేశపు భాషా, సాంఘిక జీవితం సాంస్కృతిక విషయాలలో పాల్గొంటిన ఘన విజయాలు మొదలయినవి వివరిస్తూ "మన భూమి" అన్న కార్యక్రమాన్ని. "చంద్రశేఖర విలాస నాటకం" (సంస్కృతం) "మేకయయ్య" అనే దేయ నాటకాలు మొదలయినవి ప్రత్యేక అంశాలను, వరిలల కార్యక్రమములో వచ్చే మూడు మాసాలలోను ప్రసారం చేయగలరు.

ది వాన్ దేవిడి వద్ద

24.7.66 ఆదివారం ఉ॥ 10-0 గం॥ వేలం

బొలారంలోని మిలిటరీ బ్యారక్స్ విస్తీర్ణయబడిన వస్తువులు పెద్ద మొత్తంలో గలవి మరియు ఇతర నిర్మాణాత్మక వస్తువులు చెక్‌వుడ్ దూలములు వాసములు, తలుపులు, కిటికీలు కలిగిన డ్రింక్ షీట్స్ మంగుళూరు పెంకులు పాలాడురాళ్ళు మరియు అనేక రకాల నిర్మాణపు వస్తువులు, కొయ్య, స్టీల్ ఫర్నిచర్, అలంకరణ వస్తువులు ప్రకాశకి దూరిక వంటాలు, గృహోపయోగకర వస్తువులు గలవు. జులై 23 శనివారం తనిఖీ.

కె. మూసా అండ్ సన్స్, ఆక్షనీర్స్

ఫోన్. 44111

హాజింగ్‌బోర్డు 4 వ తరగతి ఉద్యోగుల వార్షిక సమావేశం

హైదరాబాదు జులై 20

హాజింగ్‌బోర్డు నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘ వార్షికోత్సవము ఇటీవల బన్‌కపూరాలో జరిగినది. వార్షికోత్సవము కు శ్రీ రాజారామ్ కరణ్ అసిస్టెంటు ఆఫీసర్ ప్రారంభోత్సవం చేశారు. సమావేశము నకు శ్రీ మహ్మద్ ముర్తుజా అధ్యక్షత వహించారు.

శ్రీ బి. పూదయ్య ప్రధాన కార్యదర్శి రిపోర్టు సమర్పించారు. పై సమావేశంలో శ్రీ మహ్మద్ ఇస్మాయిల్, మహ్మద్ జమీల్‌ఖాన్ ఉపన్యసించారు.

మూడవ సంవత్సరము కొరకు కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు. అధ్యక్షులు: మహ్మద్ ఖురుజా అధ్యక్షులు, ఎ. సత్తార్ ఉపాధ్యక్షులు, బి. పూదయ్య ప్రధాన కార్యదర్శి సోమశి కార్యదర్శి బి. ఎల్లేష మహ్మద్ జాంగీర్ సహాయ కార్యదర్శులు, రెడ్డయ అర్గనైజింగ్ కార్యదర్శి, సయ్యద్ యాకూబ్ ప్రచారక కార్యదర్శి వరిపిమ్మ కోశాధికారి.

నాంగు సాల్లో 10 శాతం ధరల పెరుగుదల

కొత్త ఢిల్లీ, జులై 20

ఈ సంవత్సరపు బడ్జెట్ ప్రవేశపెట్టిన తరువాత నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయి. ఇప్పటి వరకు ఎప్పుడూ పెరుగలేనంత అధికంగా అంచనాలు తెలియచేస్తున్నాయి.

గత మార్చినుండి, జూన్ అఖరు వరకూ పోలీసేల్ ధరలు పదిశాతం పెరిగాయి; ఫిబ్రవరి లో 169.4 పాయింట్లుగా ఉన్న ధరలు జూన్‌కు 186.8 పాయింట్లకు పెరిగాయి.

గత సంవత్సరం ఇదేకాలంలో ధరలు కొంచెంగా మాత్రమే పెరిగాయి. 1964వ సంవత్సర ప్రథమార్థ భాగంలో ధరలు 8.9 శాతం మాత్రమే పెరిగాయి

రూపాయి మారకం విలువ తగ్గింపు తరువాత ధరలు రెండుశాతం పెరిగాయి. అలు ఈ పెరుగుదల మూడు మాసాలలోనే ప్రారంభమైనట్లు కనపడుతున్నది.

రిటెయిల్ ధరలు ఇంతకంటె అధికంగా పెరిగాయి.

ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రానికి సంబంధించిన కార్యక్రమాల సలహా సంఘ సమావేశంలో ఈ సమాచారం తెలుపబడింది. జులై 18వ తేదీన ఈ సమావేశం జరిగింది ఆకాశవాణి హైదరాబాదు కేంద్రం స్టేషన్ డైరెక్టర్ డా. ఎ. వీరభద్రరావు ఈ సమావేశానికి అధ్యక్షతవహించారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం తిరుమలరావు సభ్యులు డా. సి. నారాయణరెడ్డి, శ్రీ కె. కురువిల్లా జాన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో సమాచార, పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డయిరెక్టర్ శ్రీమతి రాజ్యం పిన్నా ఈ సమావేశానికి హాజరయ్యారు.

ఉత్పత్తిదారులు: గ్యాస్టైట్ అండ్ ఆయిల్ సీల్స్ ప్రైవేట్ లిమిటెడ్, పోస్టుబాక్సు 89, బరోడా

దక్షిణ భారతంలో అమెరికన్ హైస్కూల్ టీచర్ల బృందం

భారత సంస్కృతి పరిశీలనకు వచ్చిన 8 మంది ఉపాధ్యాయులు

మద్రాసు, జులై 20

అమెరికన్ హైస్కూళ్ళలో సాంఘిక శాస్త్రాలూ పాఠ్యశాస్త్రాలూ బోధించే పందొమ్మిదిమంది ఉపాధ్యాయులు ప్రస్తుతం దక్షిణభారతలో పర్యటిస్తున్నారు. దేశంలో రెండు నెలలుండి భారతీయ సంస్కృతి గురించి తెలుసుకొంటారు వీరు ఇండియా వచ్చారు.

ఈ బృందంలో పదిమంది పురుషులూ తొమ్మిదిమంది స్త్రీలూ ఉన్నారు. వీరంతా ఈనెల 26 తేదీన మద్రాసు వచ్చి ఇక్కడ 2 రోజులు ఉండి 18వ తేదీ తిరువనంతపురం (కేరళ)వెళ్లారు

ఇండియాలో అమెరికన్ ఎక్స్‌చేంజ్ ఫౌండేషన్ యు.ఎస్.ఇ. ఫ్ ఇండియా వీరికి భారతీయ సంస్కృతి విజ్ఞానాలను ఎప్పటికప్పుడే కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ పౌండేషన్ దక్షిణ ప్రాంత డైరెక్టరు డాక్టర్ డి. ఎస్. రావు ఇక్కడి ఈ కార్యక్రమాలకు అధ్యక్షత వహించి నిర్వహిస్తున్నారు అయా విషయాలపై సమగ్రచేత ఉపన్యాసాలిప్పించటం, ఆయా ప్రాంతం ఉండే ప్రదేశాలను వారికి తీసుకువెళ్ళి చూపటం ఈ కార్యక్రమంలో భాగాలు.

అమెరికన్ అధ్యాపకుల కోసం ఈ ఫౌండేషన్ వారు ఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇదే కార్యక్రమం కింద ఇటీవలనే (జులై 7న) 30మంది అమెరికన్ కళాశాలల విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు మద్రాసు వచ్చి వెళ్లారు.

ఈ అధ్యాపకులు మద్రాసులో కళాక్షేత్రము సందర్శించారు మద్రాసుకు పదిమైళ్ళ దూరంలోఉన్న మాంగాడు అనే ఒక గ్రామము చూచి వచ్చారు మద్రాసు విశ్వవిద్యాలయములో రాజకీయ శాస్త్ర అధ్యాయులుగా పనిచేసి విరమించిన ప్రొఫెసర్ ఆర్. శాస్త్రిగారు "పరిచయ వ్యవహారాలలో భారత దేశం భూమిక" గురించి, 'హిందూ' పత్రిక డిప్యూటీ ఎడిటర్ టి. కె. పరిహస్ "భారత దేశ లో పాంథిక సమస్యలు" గురించి కళాక్షేత్రం డైరెక్టరు శ్రీమతి రుక్మిణీదేవి "భారతీయ సంస్కృతి సంపద" గురించి, పార్లమెంటుసభ్యులు డా॥ ఎస్. చంద్రశేఖర్ "జనాభా వృద్ధి సాంఘిక సమస్యలు" గురించి, మద్రాసు విశ్వవిద్యాలయంలో ఫిలాసఫీ ప్రొఫెసర్ టి ఎం పి. మహాదేవన్ "భారతీయ అధ్యాత్మిక వాదం" గురించి చేసిన ఉపన్యాసాలను ఈ అమెరికన్ టీచర్లు విన్నారు.

సాల్టు లేక్ సిటీ (యుటా)లోని హైలాండ్ హైస్కూలులో ప్రపంచ చరిత్ర బోధిస్తున్న టి రాలీ, ఈ దేశపు ఆర్థిక రాజకీయ సంస్థలను తులనాత్మక పరిశీలించటానికి ఈ ఎన్నికైన కనుక బాగా ఉపయోగపడిందని చెప్పారు. ఇండియా గురించి మరిన్ని విషయ పరిజ్ఞానముతో తమ విద్యార్థులకు పాఠాలు చెప్పటానికి ఈపర్యటన ఎంతైనా తోడ్పడగలదన్న అభిప్రాయము వెల్లడించారాయన.

కెనరీ డు సిస్టర్ మేరీ హెర్బర్ట్ మాట్లాడుతూ, తను పాఠశాలలోని బోధనాంశాలలో ఆసియా, ముఖ్యముగా భారతీయ విజ్ఞానము బోధిస్తానని చెప్పారు. ఈ పర్యటనలో తాను చిన్న ఉపన్యాసాలు, చూచిన ప్రదేశాలు, పిల్లలకు పాఠాలుచెప్పటంలో తనకు బాగా ఉపయోగపడగలవన్నారామె. సిస్టర్ మేరీ మినియాపాలిస్ (మినెసోటా)లో సెంట్ మార్గరెట్ అకాడమీలో ప్రపంచ సంస్కృతిని బోధిస్తారు.

డా॥ వి. ఎస్. రావు ఈ కార్యక్రమ లక్ష్యాలను గురించివివరించారు. అమెరికన్ విద్యావంతులలో ఇండియా గురించిన ఆసక్తి పెంపొందించటానికి పెరుగుతున్న దన్నారాయన అక్కడి హైస్కూళ్ళలో, కాలేజీలలో భారతీయ విజ్ఞానాన్ని బోధించే కోర్సుల సంఖ్యను పెంచుకోటానికి పెరుగుతున్న దానిని బట్టి ఈ విషయం స్పష్టపడుతున్నదన్నారు డాక్టర్ రావు అమెరికాలోపెరుగుతున్న ఈ ఆసక్తికి అనుగుణంగా పీటాఇ డియాలో యూనివర్సిటీ అధ్యాపకులకోసం ఒకటి, రెండు వేసవి కార్యక్రమాలను యు. స్, ఇ. ఎఫ్, ఇ. నిర్వహిస్తున్నది ఇట్లా నిర్వహించిన ఈ కార్యక్రమాలలో ఇది అరవది.

జమ్మూ, కాశ్మీర్ వార్తాలేఖ

శ్రీనగర్, జులై 20

జమ్మూ, కాశ్మీర్ రాష్ట్రములో కూరగాయల అభివృద్ధి కొరకు పథకాలు చేపట్టటము జరిగింది

రాష్ట్రములో ముఖ్యమైన పట్టణాలలో ఖాళీ స్థలాన్నిటిని కూరగాయల అభివృద్ధికి వినియోగిస్తారు. పాయసాలు, రుసులు, విత్తనాలు సాంకేతిక విజ్ఞానం ఇతర సహాయాలను సమకూర్చి పెట్టటంతో పాటు పట్టణ ప్రజలను ప్రోత్సహిస్తారు. వ్యవసాయ విద్యాలయాలు కొనసాగుతున్న ఉన్నత పాఠశాలలు, ఇతర పాఠశాలలలోని ఖాళీస్థలాలలో కూరగాయలు పెంచుతారు

సామాన్య ప్రజలకు, రైతులకు వ్యవసాయ విధానాలను బోధించటానికి "కూరగాయల ఉత్పత్తి" గురించి వ్యవసాయశాస్త్రంలో నిపుణులు ప్రసంగాలను జమ్మూ శ్రీనగర్ ఆకాశవాణి కేంద్రాల నుంచి ప్రసారం చేయాలనుకుంటున్నారు ఇదేగాకుండా, కూరగాయల ఉత్పత్తి విషయము పుస్తకాలు ప్రచురించగలరు.

సాంఘిక విద్యా పథకం

ప్రస్తుతం జరుగుతున్న ఆర్థిక సంవత్సరంలో (1966-67) సాంఘిక విద్యకయి విద్యార్థులకు ప్రోత్సాహించటానికి రాష్ట్ర ప్రభుత్వము 15 లక్షల రూపాయలు కేటాయించింది.

ప్రస్తుతం జరుగుతున్న ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రములో పాఠశాలలు ఎలిమెంటరీ విద్యా సౌకర్యాలను అభివృద్ధి పరచాలని కూడా తలపెట్టారు

ఇందుకుగాను ఉపాధ్యాయులకు శిక్షణ యివ్వటానికి మూడు శిక్షణ పాఠశాలలు నెలకొల్పగలరు. దీనికోసంగా శ్రీనగర్, జమ్మూలోని స్త్రీల శిక్షణ కళాశాలను ఎక్కువమంది ప్రవేశపెట్టుకోటానికి వీలుగా అభివృద్ధి పరుస్తారు

వ్యవసాయ కళాశాలలు

ప్రస్తుతం జరుగుతున్న ఆర్థిక సంవత్సరంలో సుమారు 11 లక్షల రూపాయలు ఖర్చుచేసి రాష్ట్రములోని రెండు వ్యవసాయ కళాశాలను అభివృద్ధి పరచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది

తంగ్‌మార్గ్ గుల్మార్గ్ రోడ్డు

తంగ్‌మార్గ్, గుల్మార్గ్‌లను కలుపుతూ 21 కిలోమీటర్ల పొడుగు రోడ్డును నిర్మించటానికి వీలు ప్రసాంతి చాయ అన్నదానాల వాతావరణ పరిస్థితులకు తట్టుకోగలిగేటట్టుగా ఈ రోడ్డును నిర్మిస్తారు. ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే పర్యాటకులు పొడుగువారు. ముఖ్యంగా శీతాకాలంలో, యాత్రికులు గుల్మార్గుకు వెళ్లటానికి వీలౌతుంది.

వృత్తులు, కళలు రేపు

శ్రీనగర్‌లో వివిధ వృత్తులు, కళల గురించి వివరించటం పరిశీలనలు నిర్వహించటానికి జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక విషయాలలో నిపుణులతో ఒక సమావేశాన్ని నిర్వహించింది.

దేశంలో ఆరోగ్య పరిస్థితులు

న్యూఢిల్లీ, జులై 20

గడచిన జూన్ నెలలో అస్సాంలో గోవాక్ కల్లోలాలూ, బీహార్‌లో దర్భాంగా కల్లోలాలూ, మధ్యప్రదేశ్‌లో ధర్మపురి లోనూ, మహారాష్ట్రలో థాణా జిల్లాలోనూ, కేంద్ర పాలిత ప్రాంతాలు గోవా, దయ్యా, డామన్ లోనూ పెచ్చుమీరి మనూచి వచ్చింది. ఆంధ్రప్రదేశ్‌లో చిత్తూరు గుంటూరు, హైదరాబాదు జిల్లాలు, కృష్ణ, మెదక్, నల్గొండ, శ్రీకాకుళము విశాఖపట్టణం జిల్లాలలో కొద్దిమేరకు మాత్రం ఈ వ్యాధి వచ్చింది.

అస్సాంలో, గువాహతీ, గుంటూరు, హైదరాబాదు మహబూబ్‌నగర్ జిల్లాలలో కొద్దిమేరకు వచ్చింది.

ఫ్రాన్సు అణుబాంబు పరీక్ష

పారిస్, జులై 21

అగ్నేయ పసిఫిక్ ప్రదేశంలో ఫ్రాన్సు తన అణుబాంబును పేలి చూచింది. జులై 2వ తేదీన ఫ్రాన్సు అణుబాంబు పరీక్షలను తిరిగి ప్రారంభించింది

ఇండియా నుంచి బ్రిటన్‌కు నూలు వస్త్రాల ఎగుమతులు

19 50-60 సంవత్సరాల కోటా

లండన్, జులై 21

ఈ సంవత్సరము ఇప్పటికంటే ఇండియా 1,150,000 పౌండ్ నూలు 19,000,000 కన్నా నూలు వస్త్రాలూ, తయారైన దుస్తులను బ్రిటన్‌కు ఎగుమతిచేసే కొత్త ఏర్పాటు జరిగి దరి బాధిత మండలి అధ్యక్షుడు శ్రీ డగ్లస్ జే జాన్సన్ సభలో ప్రకటించారు. 19 2 నుంచి 1965

రేపే సా॥ 3-30కు విడుదల

అమెరికాలో రాత్రి సమయాలలో జరిగే విశేష దృశ్యాలు చూచి ఆనందించండి

అమెరికా బై నైట్

(ఈస్ట్‌మన్ కలర్)

(పిల్లలకు మాత్రమే)

నటరాజ్ - సికింద్రాబాద్

ఆటలు: 8-30 6-30, 9-30

—హన్సా పిక్చర్స్ రిలీజ్

11వ సంయుక్త వారం

ఆహ్లాదకరమైన అపూర్వ ప్రణయ గాథా చిత్రం

శ్రీ. వి. ప్రొడక్షన్స్:

దోబదన్

(ఈస్ట్‌మన్ కలర్)

తారాగణం: అశోకకుమార్, మనోజ్‌కుమార్, నిమ్మి ప్రాణ్, శాస్త్రి, మన్‌మోహన్ కృష్ణ, ధుమల్, మోహన్ కోటి.

దర్శకత్వం: రాజ్ ఖోస్లా — సంగీతం: రవి

పాటలు: షకీల్

లిబర్టీ హైదరాబాద్ — ప్రకాష్ హైదరాబాద్

ఆటలు: 8-30, 6-00, 9-30

శ్రీ సనీ కార్పొరేషన్ రిలీజ్

రేపే సా॥ 3-0 గం॥ పునః ప్రారంభం

ఫాంటొమస్

(ఈస్ట్‌మన్ కలర్)

మనోహర్ సికింద్రాబాద్

ఆటలు: 8-30, 6-30, 9-30

15వ సంయుక్త వారం

శ్రీ విఠల్ ప్రొడక్షన్స్:

అగ్గిబరాటా

(తెలుగు)

నిర్మాత, దర్శకుడు: బి. విఠలాచార్య — సంగీతం: అయ్య కృష్ణమూర్తి

తారాగణం: ఎన్. టి. రామారావు, రాజశ్రీ, వాణిశ్రీ, ముక్కామల, రామదాసి (కొత్త తుడు), రమణారెడ్డి, జాలకృష్ణ.

రీగల్ - హైదరాబాద్ — సెలెక్ట్ - బొలారం

ఆటలు: 6-00, 9-30 — ఆటలు: 3-30, 6-00, 9-30

మరియు నర్సింహాటాకీస్ బాగార్టుపటాకీస్ — ప్రకాశ్ నిజామాబాద్

-పూర్ణా పిక్చర్స్ రిలీజ్

నేడే ఆఖరి రోజు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు బంగారు పతకాన్ని, భారత ప్రభుత్వ రజత పతకాన్ని పొందిన.

అన్నపూర్ణా పిక్చర్స్:

డాక్టర్ చక్రవర్తి

(తెలుగు)

తారాగణం: నాగేశ్వరరావు, అగ్గయ్య, సావిత్రి, గుమ్మడి.

దర్శకత్వం: ఆదుర్తి సుబ్బారావు — నిర్మాత: డి. మధుసూదనరావు బి. ఎ.

సంగీతం: ఎస్. రాజేశ్వరరావు

అలంకార్ - సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

-నవయుగ

ఆంజలి

ఆనరల్ బజార్, సికింద్రాబాద్

ఫోన్: 74816

నేడు

ఉ॥ 10-0 కు

ప్రత్యేక ఆట

అపూర్వ చింతామణి

తారాగణం: కాంతారావు, దేవిక, గుమ్మడి, రేట్లు 6) పైసలు, 6. 1/- 1-00, 1 80.

4వ సంయుక్త వారం

కొత్త ప్రింటు

బసంత్ - హైదరాబాద్

ఆటలు: 2-00 6-00, 9-30

సంజీవ్ - సికింద్రాబాద్

ఆటలు: 1-45, 6-15 9-30

106వ రోజు

శ్రీదేవి ప్రొడక్షన్స్:

పరమానందయ్య శిష్యులు కథ

(తెలుగు)

దర్శకత్వం: సి. పుల్లయ్య — సంగీతం: పింగళి నాగేంద్రరావు

తారాగణం: యన్.టి. రామారావు, పద్మశ్రీ, బి. నాగయ్య, యల్. విజయలక్ష్మి, శోభన బాబు.

సాగర్ - హైదరాబాద్

ఆటలు: 2-15, 6-00, 9-30

రేపు వారం:

వెంకటలక్ష్మి - ఇమ్లీబన్

-పూర్ణా పిక్చర్స్ రిలీజ్

4వ సంయుక్త వారం

సత్యజ్ మోస్:

మేరేలాల్

దర్శకత్వం: సత్యజ్ బోస్

సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్

అశోక్ హైదరాబాద్ — ప్యారడైజ్ సికింద్రాబాద్

ఆటలు: 8-15, 6-30, 9-30

మరియు స్టేట్ రఘువీర్ బారంగాబాద్ పద్మనీ సింధ్ లాతూర్

-భవలక్ష్మి పిక్చర్స్ రిలీజ్

కత్తి	సాధారణ	ఉప్పాన్ గంధ	హైదరాబాదు
	హైదరాబాదు, జూలై 20		
బియ్యపు	360	545	
ఉల్లిగడ్డ	15	4	
ఎల్లిపాయలు	16	310	
[illegible]	1 8	128	
జిల్లా గోధుమ	14	50	
శనగపప్పు	143	145	
పెసలు	00	04	
పెసలు	80	122	
ఉలవలు	74	76	
కొల్లిపిట్ట	70	80	
తెల్లదుక్క	69	72	
కందులు	88	93	

అమెరికా వత్తిడి ఫలితంగానే రూపాయి మారకం విలువ తగ్గింపు

జరిగిందని కాంగ్రెసు కార్యవర్గ సమావేశములో శ్రీ టి. టి. కృష్ణమాచారి ప్రభృతులతీవ్రవిమర్శ

న్యూఢిల్లీ, జూలై 20

నిన్న జరిగిన కాంగ్రెసు కార్యవర్గ సమావేశము రూపాయి మారకము విలువ తగ్గింపు, దేశ ఆర్థిక పరిస్థితి పై చర్చలు జరిపింది. నిన్న చర్చ లన్నీ పూర్తికాలేదు.

ఈ సమావేశానికి ఆర్థిక మంత్రి శ్రీ శచీంద్ర చౌదరిని ప్రత్యేకంగా ఆహ్వానించారు.

శ్రీయుతులు మొరార్జీ దేశాయి, యు. యన్. ధేబరు, కృష్ణమీనన్, టి. టి. కృష్ణమాచారి, డా॥ రామ సుబ్బాగ్ సింగు, బిజూ పట్నాయక్ చర్చలలో పాల్గొన్నారు.

ప్రణాళికా సంఘ ఉపాధ్యక్షులు శ్రీ అశోక్ మెహతా ఒక సందర్భములో చర్చలలో కలుగచేసుకొన్నారు.

రూపాయి మారకం విలువతగ్గింపు అనులువరచటం ఉచితమా, అనుచితమా అని దాని అమలు తర్వాత తీసికొనవలసిన చర్యలను గూర్చి చర్చలు జరిగాయి.

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ సమావేశానికి అధ్యక్షత వహించారు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా హాజరయినారు.

అమెరికా వత్తిడి ఫలితం

ఆర్థిక సహాయము విషయాలలో అమెరికా సలహాలకే పాటించితే, అమెరికాకు ఆర్థిక దాస్యం చేయవలసి వస్తుందని ప్రత్యేక ప్రమాదము ఉంటుందని శ్రీ టి. టి. కృష్ణమాచారి హెచ్చరించారు.

రూపాయి విలువ తగ్గింపుతోపాటు, అమెరికా ఏ సహాయిచ్చినా అది భారత శ్రేయస్సుకు అనుగుణముగా వుండదని, పైగా ఆ దేశానికే ఎప్పుడూ లాభకరంగా వుంటుందని శ్రీ కృష్ణమాచారి అన్నారు. లాటిన్ అమెరికా దేశాలకు బారి దేశాల కరెన్సీ విలువలను తగ్గించుకొనమని మూడుసార్లు అమెరికా సూచించిన విషయాన్ని వీరు ఈ సందర్భములో ఉపన్యసించారని తెలియవస్తున్నది.

రూపాయి విలువ తగ్గించుకొనమని అమెరికా వత్తిడి చేయలేదన్న ప్రభుత్వ ప్రకటనలో వినలేదని అన్నారు కాను ఆర్థికమంత్రిగా ఉన్న కాలములో ఇందుకు జరిగిన అమెరికా వత్తిడి రెండు సంవత్సరాలు అంటించిన సంఘటనను వీరు ఉటంకించినట్లు చెబుతున్నారు.

దేశ ఆర్థిక వ్యవస్థను, విదేశీ సహాయముమీద ఆధారపడనివ్వరాదని విధంగా పునర్వ్యవస్థీకరించాలని కూడా శ్రీ కృష్ణమాచారి సూచించారట.

రూపాయి విలువ తగ్గింపు దేశ విలువనే తగ్గించింది

మరొక మాజీ ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయి కూడా రూపాయి విలువ తగ్గింపును తీవ్రంగా విమర్శించినట్లు తెలియవస్తున్నది ప్రభుత్వం ఈ తర్యను తీసికొనేముందు మాజీ ఆర్థిక మంత్రులనూ, ప్రతిపక్ష నాయకులనూ సంప్రదించి వుండవలసినదని కూడా వారన్నారు

ప్రభుత్వ చర్య రూపాయి విలువను తగ్గించటంతోపాటు, ప్రభుత్వ విలువనూ, దేశపు విలువను కూడా తగ్గించినదన్నారు

రూపాయి విలువ తగ్గించిన తర్వాత తీసికొనవలసిన చర్యలు వెంటనే తీసికొనకపోవటం వారు తమ తీవ్ర విస్మయాన్ని వెల్లడించారు.

విదేశీ ప్రభుత్వం పౌండు విలువను తగ్గించినపుడు, దానితోడుగా తీసికొన్న అనుబంధ చర్యల జాబితా 750 వేజీలవరకూ ఉన్నదనీ, ప్రభుత్వ నిర్ణయంతోపాటు ఈ అనుబంధ తీర్పులనూ బ్రిటన్ ప్రకటించినదనీ శ్రీ మొరార్జీదేశాయి ఉదహరించారు. రూపాయి విలువ తగ్గించి నెలావధి హేసరోజులైనా ప్రభుత్వం ఎట్టి చర్యలు తీసికోవాలో ప్రభుత్వానికి తెలిసినట్లేలేదని వీరన్నారు.

ప్రముఖ పరిశ్రమలనుండి లైసెన్సులు, వేతనాల పెంపుదలను అపటం ఒక మార్గంగా శ్రీ మొరార్జీ సూచించినట్లు తెలుస్తున్నది.

శ్రీ వి. కె. కృష్ణమీనన్ రూపాయి విలువ తగ్గింపుపై మొరార్జీని అలవరచుగావి వేతనాలు పెంచవద్దన్న విరి సూచనను వ్యతిరేకించారు. ధరలు పెరుగకుండామా, జీతాలు పెరుగకుండామానేస్తే, వేతనాలు పెంచకుండా వుండవచ్చన్నారు.

విదేశీమారక ప్రదర్శ పొదుపు సాధనకు విదేశీ వాణిజ్యాన్ని జాతీయం చేయాలని వీరు సూచించారు.

దేశ ఆర్థిక వ్యవస్థలో తీవ్రమైన మార్పులు చేయాలన్నారు.

శ్రీ ధేబర్ కూడా రూపాయి విలువ తగ్గింపును వ్యతిరేకించారు. రూపాయి విలువ తగ్గటంతోపాటు, దేశంలో ప్రవోల్బణం పెరిగిందనీ, ఉత్పత్తి పడిపోయిందనీ అన్నారు.

శ్రీ బిజూ పట్నాయక్ డా॥ రామ సుబ్బాగ్ సింగ్ రూపాయి విలువ తగ్గింపును విమర్శించారు. మరొకసారి ఇట్టి పరిస్థితి వర్చడకు దా తగిన చర్యలు తీసికోవాలని వీరు సూచించారు.

సమావేశం సాయంత్రం కూడా జరిగింది కాని చివరి ఎట్టి తీర్మానం చేయలేదు

చర్చలలో పాల్గొన్న ముఖ్యమంత్రులలో చాలామంది అందరూ ధరల పెరుగుదలను అరికట్టవలసి అవసరాన్ని నొక్కి చెప్పారు. ఎన్నికలముందు ధరలు పెరిగితే ప్రజలకు సమాధానం చెప్పడం కష్టమన్న భయాన్ని వీరు వ్యక్తం చేశారు.

ఆర్థికమంత్రి శ్రీ శచీంద్ర చౌదరి రూపాయి విలువ తగ్గింపు తరువాత ప్రభుత్వం తీసుకొన్న చర్యలను వివరించారు రూపాయి విలువ తగ్గింపు తరువాత ధరలు అంతగా పెరుగలేదన్నారు. ప్రభుత్వ వ్యయంలో మూడు శాతము కోత పెడతామన్నారు. బాణగవ్రణాలకు పరిమితి మించి అధిగా నోట్లను అచ్చువేసి విడుదల చేయమన్నారు. అహార పదార్థాలకు సబ్సిడీ ఇస్తామన్నారు.

బ్రిటన్-ఫ్రాన్స్ మధ్య ఛానల్ టన్నెల్

నిర్మించాలని ఉభయ దేశాల నిర్ణయం

లండన్, జూలై 20

రెండు దేశములకు లోబడి తమ దేశాల మధ్య ఛానల్ టన్నెల్ నిర్మించాలని బ్రిటన్-ఫ్రాన్సులు నిర్ణయించినవి. ఫ్రెంచి ప్రధాన మంత్రి ఎం. పాంపిడో లండన్ పర్యటన పూర్తి అయిన తరువాత జూలై 8న ఈ సంగతి ప్రకటితమైనది.

ఛానల్ టన్నెల్ ప్రాజెక్టుకు సంబంధించిన సాంకేతిక, ఆర్థికాది సమస్యల పరిశీలనకు నియమించిన వివిధ దేశాల నిపుణుల సంఘం కృషి పూర్తి కావస్తున్నందుకు ఉన్నది ప్రకటనలో బ్రిటన్ ప్రధాన మంత్రి శ్రీ హెరాల్డువిల్సన్, ఫ్రెంచి ప్రధాన మంత్రి ఎం. పాంపిడో సంతృప్తి ప్రకటించారు.

మొదటి పారి 150 సంవత్సరాలకు పూర్వం ఊహించిన ఒక ప్రణాళిక ఇప్పుడు కార్యరూపం దాల్చబోతున్నదని ఈ నిర్ణయం అర్థము.

గుర్రాలు గాలి పీల్చుకొనే సౌకర్యాలుండే జలాంతర్గామి జహాజుల మార్గానికి సంబంధించిన ప్రణాళికలను, రైలు మార్గాల నిర్మాణం జరుగక ముందే 1802లో ఫ్రాన్స్‌లో ప్రదర్శించినారు.

సారంగాలూ, పరిశోధనల నిర్మాణానికి ఉపయోగపడే చాలా ప్రణాళికలు ఆ తరువాతి సంవత్సరాలలో వచ్చినవి. ఛానల్‌కు ఇరువైపులా నిర్మాణం పని 1979 ప్రారంభమైనది.

ప్రయోగంగా ఆనాడు నిర్మించిన పొరంగాలు సముద్రం అటుపోటు కు లోబడి ఉనాటికి ఉన్నవి అయితే బిటనుపై ఫ్రాన్స్ దాడి చేయడానికి ఈ పొరంగం కాటగా ఉపయోగపడే ప్రమాదం కలదని సైన్యాధ్యక్షుడు సర్ గార్నెట్ వుల్‌స్లీ ప్రకటించడంతో నిర్మాణం పని ఆగిపోయింది.

పొరంగాన్ని నిర్మించాలనే ఆలోచన మొదటి ప్రపంచ యుద్ధం తరువాత పల్లవించింది. కానీ అనుకూల భావం వ్యక్తంకాలేదు ఈ సమస్యకు సంబంధించిన వివరాల నివేదికను తయారు చేసేందుకు బ్రిటిష్, ఫ్రెంచి అమెరికన్ నిపుణుల సంఘాన్ని రెండవ ప్రపంచ యుద్ధం తరువాత నియమించారు. రైలుమార్గం ఉండే సొరంగమయితే కాగుంటుందని ఈ సంఘము అభిప్రాయపడింది.

రాష్ట్రాల సమాచార మంత్రుల సమావేశం

ఢిల్లీలో నేడు, రేపు

న్యూఢిల్లీ, జూలై 20

వివిధరాష్ట్రాల సమాచార మంత్రుల సమావేశము జూలై నేడు రేపు న్యూఢిల్లీలో జరుగుతున్నది. శ్రీ ప్రధాన సమాచారశాఖామంత్రి శ్రీ రాజబహదూర్ ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తున్నారు.

జాతి ముఖ్యమైన జాతీయ కార్యక్రమాలను జనులకు ప్రచారంలోకి తేవడంలో శ్రీ ప్రధ. రాష్ట్ర ప్రభుత్వ సమాచార శాఖలమధ్య యితోధిక సహకార సాధనకు తీసుకోవల్సిన చర్యలను గురించి ఈ సమావేశంలో చర్చిస్తారు. బుటు జీ నియంత్రణ కార్యక్రమం, జాతీయ పొదుపు ఉద్యమం, ఆహారోత్పత్తి పెంపుదల పథకం మొదలైన వాటిని గురించి ప్రచారం విరివిగా కొనసాగవల్సి వున్నది. శ్రీ ప్రధ ప్లానింగు మంత్రి, ఆహార మంత్రి, వ్యవసాయ మంత్రి ఈ సమావేశానికి హాజరవుతున్నారు.

సరిహద్దు ప్రాంతాలలో నూ, సాయుధ దళాలను గురించి కొనసాగవల్సిన ప్రచారం తాలూకు అవసరాలు కూడ ఈ సమావేశంలో చర్చకు రాగలవు. ప్రణాళికను గురించి ప్రజలకు విరివిగా తెలియచేయడానికి కరపత్రాలను ప్రాంతీయ భాషలలో తయారు చేసి, సరిహద్దు ప్రాంతాలలో భారీ ఎత్తున పంచిపెట్టే విషయం కూడ ఈ సమావేశంలో పరిశీలనకు రాగలదు.

ఈ సమావేశానికి ముందు రెండు రోజులపాటు రాష్ట్ర సమాచార శాఖల కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సమావేశచేసే సిఫార్సులు ప్రాంతీకరణగా, సమాచారమంత్రులు చర్చలు కొనసాగిస్తున్నారు.

మంత్రి వర్గములో మార్పులు ప్రజాస్వామ్య విరుద్ధము

శ్రీ కొత్త రమురామయ్య విమర్శ

గుంటూరు, జూలై 20

రాష్ట్ర మంత్రి వర్గంలో ముఖ్యమంత్రి ఇటీవల జరిపిన మార్పులు ప్రజాస్వామ్య విరుద్ధమని, కాబట్టి దేనినవని నిన్న ఇక్కడ శ్రీ దేవస్థలి మంత్రి శ్రీ కె. రమురామయ్య విమర్శించారు.

ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి తమలో ఏకీభవించని మంత్రులాళులలో మార్పులు చేశారని, ఈవిధంగా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి ప్రజలలో కొన్నివర్గాల పట్ల ఆయన వివక్ష చూపుతున్నారని చెప్పారు.



పి. ఎస్. జి. డీజిల్ ఇంజన్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే తత్కాలికి మంజూరైనది

సర్కులర్ నంబర్ HPS (ఎ) 8999/66 తేది: 28-5-66

డిస్ట్రిబ్యూటర్స్:

కిసాన్ బిజిలీ ఘర్

186 రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్

P.S.G Engine

ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్ సిటీస్మాల్ కాజస్ చీఫ్ జడ్జికోర్టులో హాజరగుటకు

ప్రకటన

S. C నెం: 245 ఆఫ్ 1966

మహమ్మద్ ఇసాఖ్ .... వాది

మరియు

హనుమంతరావు .... ప్రతివాది మధ్యన

పైన పేర్కొన్న పేరు గల వాదినుండి రు 600/- రాబట్టుకొనుటకై నీ పైన కేసు దాఖలుపరచియున్నాడు. పై కేసు సందర్భమున నీకు పత్రము అందజేయుటకు ప్రయత్నించగా అట్టి నీవు తీసుకొనుటకు నిరాకరించుచున్నందున నీవు స్వయంగా కాని లేక పరోక్షద్వారా కాని 25-7-1966 ఉ॥ 11-0 గం॥ పై కోర్టులో హాజరగుటకు ఉత్తర్వు జారీచేయనైనది. లేనియెడల పై తేదిన కేసు విచారించి ఎక్స్‌పార్టీ చేయబడును.

కోర్టు ఉత్తర్వు ప్రకారం

ఎస్. వి చౌసాల్కర్

వాదిపరవు అడ్వొకేట్

6వ సంయుక్త వారం

కమల్ (హైదరాబాద్) రాజేశ్వర్ (సికింద్రాబాద్)

ప్రతిరోజు 3 ఆటలు: 2-15, 6-00, 9-45

మరియు రామా (వరంగల్) అశోక్ (నిజామాబాద్) నాగేశ్వర్ (కొత్తగూడెం)

—ఎస్. ఎస్. ఎ. పి. రిలీజ్

'నానావస్తు విక్రయశాల'

సరికొత్త సహకార ప్రయోగం

దేశంలో, సహకార పద్ధతిన ఏర్పాటయిన మొట్టమొదట "సూపర్ బజారు"-నానా వస్తు విక్రయశాల - న్యూఢిల్లీలో జూలై 15 న పని ప్రారంభించింది. ఇంతవరకూ ఇటువంటి ప్రయోగం జరగటం ఇదే ప్రథమం. కనాట్ సర్కస్‌లో విండ్సర్ మార్కెట్ ప్రాంతంలో, ఎన్నో అంతస్తులతో కొత్తగా నిర్మాణమయిన భవనంలో ఈ వస్తు విక్రయశాల ఏర్పాటయింది.

శాలా పరికొత్త పద్ధతిలో యీ "సూపర్ బజార్"కి ప్రారంభోత్సవం జరిగింది అనేకహస్తాలు అయిదు గంటల తర్వాత సరుకులు కొనుక్కొనేందుకని లోపలికి వెళ్ళిన మొట్టమొదటి కట్టు వస్తువులే, దానికి ప్రారంభోత్సవం జరిపారు ఒకకోటిరూపాయల పెట్టుబడితో ఏర్పాటయిన యీ విక్రయశాలలో, ప్రజలకు కావలసిన నిత్యావసర వస్తువు మా సరుకులనూ, మిగతా బజార్ ధరలకంటేతక్కువగా వరసమయిన ధరలకు అమ్ముతారు. ఇక్కడ విక్రయించే సరుకులను, ఎలాయో ఫ్యాక్టరీలనూ, పరిశ్రమలనుంచి ఉత్పత్తిదారులవద్దనుంచి నేరుగా సేకరిస్తారు.

ఈసూపర్ బజార్‌ను తెరిచినరోజునే మొత్తం పదిహేను రకాల వస్తువులనూ సరుకులనూ అమ్మడానికి పెట్టారు ఆహార ధాన్యాలూ, ఆకరాలు మొదలుకొని, సుగంధ ద్రవ్యాలూ, మందులూ, పుస్తకాలవరకూ ఎన్నోరకాల సరుకులున్నాయి వీటిలో, కమేరాలు, ప్రణాళికలకు అవసరమయిన సరుకులూ, వస్తువులూ ఎన్నెన్ని అయితే ఉంటాయో అన్నిటినీ ఇక్కడ విక్రయిస్తారు

ఈ నానా వస్తు విక్రయశాలలో తెప్పుకోదగిన ఒక కొత్త అంశం - శాలకు విభాగం. చిన్న పిల్లలకు కావలసిన గుడ్డలు దస్తులు, పుస్తకాలు, ఆట వస్తువులు ఇక్కడ అమ్ముతారు. పిల్లలు ఆడుకునేందుకుగాను విడిగా చోటు ఏర్పాటు చేశారు కూడా. తల్లిదండ్రులు సరుకులను కొంటూన్న సమయంలో మరీ చిన్న పిల్లలను ఆడించడానికి ఒక ఏర్పాటు వుంటుంది. పుస్తకాలు కొనుక్కునేందుకు స్తోమతు లేని విద్యార్థులకోసమని, గ్రంథాలయం, పత్రికా మందిరం కూడా ఉంటాయి ఈ భవనంలో. మిగతా దుకాణాలలోకంటె తగ్గింపు ధరలకు ఇక్కడ విద్యార్థులకు పుస్తకాలు అమ్ముతారు.

వాడకం సరుకుల ధరలను బాగా అదుపులో తెచ్చేందుకు వీలుగా, వచ్చే రెండేళ్ళలోనూ ఈ సూపర్ బజార్‌కి 10 శాఖలను ఢిల్లీలో యేర్పాటు చేస్తారు. రాగల ఆరు మాసాలలోనూ ఇలాంటి శాఖలు పని ప్రారంభించగలవని భావిస్తున్నారు. వేర్వేరు సహకార విక్రయశాలలకు, ఈ సూపర్ బజార్ సిద్ధాంతాలు; టోకు రేటున సరుకులు సరఫరా చేస్తారు. ఇప్పుడే ఏర్పాటయిన నానావస్తు విక్రయశాల మొదటి సంవత్సరములో, నాలుగు కోట్ల రూపాయల విలువ గల సరుకులను అమ్మగలదని అనుకుంటున్నారు. రెండవసంవత్సరంలో 12 కోట్లరూపాయల ఖరీదుగల సరుకులు చేరామడి కాగలవని అంచనా.

ఉత్తరోత్తరా ఇలాంటి విక్రయశాలలను సహకార పద్ధతిన దేశంలోని పెద్దపెద్ద నగరాలన్నిటిలోనూ తెస్తారు. ఈ సూపర్ బజార్‌లనేవి మన దేశానికి కొత్తవే అయినా, పశ్చిమ దేశాలలో ఎంతో జయప్రదంగా పని చేస్తూనే ఉన్నాయి. తమ అవసరమైన రకరకాల సరుకులకోసమని వేర్వేరు దుకాణాలకు పోయే అవసరముతప్పుతుంది కనక, ఆ దేశాలలో గృహిణులు ఇలాంటి విక్రయశాలలకే వెళుతుంటారు. పైగా ఇక్కడ సరుకులు దొరుకుతయినా, సరసమయిన ధరలకు అభిస్తాయి కూడా.

నియత్నాత కోసం తనే తండ్రులలో దిగుటకు చైనా సంసిద్ధత

హాంగ్ కాంగ్, జూలై 20

అమెరికా దురాక్రమణదారులకు తుదిచివేతకు, వియత్నాం ప్రజలు కోరినంతనే రంగంలోదిగుటకు చైనా సిద్ధంగా వున్నదని లిబరేషన్ ఆర్మీ డైలీ ప్రకటించింది.

వియత్నాం ప్రజల అవసరాలకు అనుగుణంగా, వారిసూచనలకు లోబడి వారు సాగిస్తున్న పోరాటలో చైనా సహాయపడగలదని ఈ సైనిక పత్రిక ప్రకటించింది.

అమెరికా, జపాన్, సమ్రాజ్యవాదులు వియత్నాం పోరాడుతున్నప్పుడు, ఇతరులు భూమిమీద పోరాడవచ్చునికూడా ప్రకటించింది.

70 కోట్లచైనా ప్రజలూ, వారి సైన్యం వియత్నాం ప్రజల సహచరులని, మనిషాల చైనా దేశం వియత్నాం ప్రజలుపయోగించవచ్చని యీ సైనిక దిన పత్రిక ప్రకటించింది.

రేపే ఉ॥ 11-00 గం. గొప్ప ప్రారంభం

BM బాబూమూవీస్

కన్నెమనసులు

దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు — నిర్మాత: సి. సుందరం — సంగీతం: మహాదేవన్

బసంత్ (హైదరాబాద్) అలంకార్ (సికింద్రాబాద్) శ్రీనివాస్ (వరంగల్)

రేపు, శని, ఆదివారములు 4 ఆటలు: ఉ॥ 11.00, 2.30, 6.00, 9.30

మీ సీట్లను ముందుగా రిజర్వు చేసుకొనండి

రెండు థియేటర్లలో ఆటల సమయముల యందు అడ్వాన్సు బుకింగ్ హెచ్చుతరగతులకు మాత్రమే కలదు.

—శ్రీ ఫిల్మ్స్ రిలీజ్

రేపే ఉ॥ 11-00 లకు మార్నింగ్‌షోతో గొప్ప ప్రారంభం

ఒ. పి. రాల్హాన్స్:

ఫూల్ ఔర్ పత్థర్

(ఈస్ట్‌మన్ కలర్)

నిర్మాత, దర్శకుడు: ఒ. పి. రాల్హాన్ — సంగీతం: రవి

తా॥ మీనాకుమారి ధర్మేంద్ర, శశికళ, లలితాపవార్, మన్ మోహన్ కృష్ణ. లీలాచిట్నీస్ వగైరా.

నౌరంగ్, ప్రభాత్, ఆషా — హైదరాబాద్

అజంతా — సికింద్రాబాద్

ఆటల సమయాలు: రోజూ 4 ఆటలు: 11-00, 2-45, 6-00, 9-30

అన్ని థియేటర్లలోనూ అడ్వాన్సు బుకింగ్ కలదు

—మూవీస్ విడుదల

Edited printed and published by M. Maro thamareddy M. A. for the Golkonda publications, Ltd at Golkonda printing press Hyderabad